

# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

శుక్రవారం 7 మార్చి 2025




# రహదారిపై మురుగునీరు శాశ్వత పరిష్కారం ఎప్పుడెప్పుడు?

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి : పట్టణంలోని ప్రధాన రహదారుల పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నంగా మారుతోంది. ఎస్పీ నివాసం ముందు గల ప్రధాన రహదారిపై బుధవారం మురుగునీరు పారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. రహదారిపై నీరు నిల్వ ఉండటంతో వాహనాలు రాకపోకలకు ప్రమాదం ఏర్పడనుంది. అంతేకాక, మురుగు నీటి దుర్వాసన ప్రజలను తీవ్ర అసహనానికి గురిచేస్తోంది.

**ప్రతిరోజూ అదే సమస్య**

స్థానికులు చెబుతున్న విధంగా, ఇదేమీ కొత్త సమస్య కాదు. ఈ ప్రాంతంలో మురుగు నీరు తరచుగా రోడ్లపైకి వస్తూ ఉంటుంది. వర్షాలు పడినా, డ్రైనేజీ పైపులైన్లు గందరగోళంగా మారినా ఇదే పరిస్థితి. సంబంధిత మున్సిపల్ అధికారులు సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల మౌనం – ప్రజలకు అవస్థలు**

“ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. దుర్వాసన భరించలేక పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారిలో నడుచుకుంటూ వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది,” అని ఓ స్థానిక నివాసి ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలుఈ సమస్యపై మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేయాలని, శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వం జోక్యం చేసుకుని త్వరగా చర్యలు తీసుకుంటుందా? లేక ఇలాగే ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉంటారా? – ఇది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# మహిళలు డ్రైవింగ్ నేర్చుకోవడం వల్ల ఉపాధి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





- డ్రైవింగ్ నేర్చుకోవడం వల్ల మహిళల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది
- మహిళ డ్రైవర్లకు మంచి భవిష్యత్తు ఉంది.
- డ్రైవింగ్ శిక్షణ నేర్చుకున్న మహిళలకు స్వయం ఉపాధి పథకాల ద్వారా రుణాలు.
- మహిళలు క్యాబ్ డ్రైవర్లుగా స్వయం ఉపాధి
- రెండవ విడత మహిళలకు డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించిన జిల్లా కలెక్టర్.

మిగతా 5లో

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి



- ✦ రాజీ మార్గమే రాజ మార్గము
- ✦ సమస్యలు సత్వర పరిష్కారం
- ✦ కక్షి దారులకు సమయము డబ్బు ఆదా అవుతుంది
- ✦ కోర్టుల చుట్టూ తిరగ వలసిన అవసరం ఉండదు

: దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్

మిగతా 4లో

# ప్రాణరక్షణకు అంకితమైన మా సంస్థలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం - వెల్నెస్ హాస్పిటల్స్ యాజమాన్యం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : ప్రాణరక్షణకు అంకితమైన మా సంస్థలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం అని వెల్నెస్ హాస్పిటల్స్ యాజమాన్యం అన్నారు. గురువారం వెల్నెస్ హాస్పిటల్స్ లో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి, 2025 న జరిగిన ఒక తీవ్రమైన ఘటనను ప్రజలకు తెలియజేయదలిచింది. మా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఒక రోగి దురదృష్టవశాత్తు కన్నుమూసిన నేపథ్యంలో, కొంతమంది వ్యక్తులు హాస్పిటల్ పై దాడికి పాల్బరి విధ్వంసం సృష్టించడంతో పాటు, డబ్బు వసూలు చేయాలని ప్రయత్నించినట్లు మేము గమనించాము. ఈ సంఘటనకు సంబందించిన నిజాలను పూర్తిగా, పారదర్శకంగా అందరికీ తెలియజేయడం మా బాధ్యతగా భావిస్తున్నాము అని వారు అన్నారు. జహీరాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో పేషెంట్ సిజేరియన్ (SCS) శస్త్రచికిత్స చేయించుకున్నారు. తీవ్రమైన అంతర్గత రక్తస్రావం, తక్కువ రక్తపోటు, అధిక గుండె వేగం కారణంగా ఆమెను అత్యవసరంగా మా హాస్పిటల్కు తరలించారు.

మిగతా 5లో

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

- క్షేత్ర స్థాయిలో ఇబ్బంది లేకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 5లో

7 medak 2_Layout 1 06-03-2025 23:06 Page 1



## శ్రీ భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో భక్త మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో గురువారం పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించిన నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్నాం మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి అనంతరం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి కి శాలువాతో పద్మశాలి సంఘం పెద్దలు సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు



నగేష్ సెట్, మాజీ సర్పంచ్లు వెంకటేశం, దత్తు, రాజు నాయక్, టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజ గౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్, నాయకులు వీరేశం సేట్, గౌరీ ప్రసాద్, చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, మచెందర్ పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు 11%రిజర్వేషన్లు ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి

### రెండు మంత్రి పదవులు ఇవ్వాలని డిమాండ్

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎస్సీ కమిటీ హాల్లో గురువారం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిన్నరాజీగాని కిషన్ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు మైస రాములు మాదిగ,కర్రోల్ల కనకయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జస్టిస్ జస్టిన్ సమీమ్ అక్తర్ కమిషన్ రిపోర్ట్ ఈనెల 10వ తేదీ వరకు గడువు ఉన్నందున గతంలో ఇచ్చిన నివేదికలో ఉన్న లోపాలను సవరించి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయాలి. తెలంగాణలో అత్యధికంగా ఉన్న మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలి. ఎస్సీ వర్గీకరణ మూడు గ్రూపులు కాకుండా ఏబిసిడిలుగా వర్గీకరించాలి మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం 9%గా ప్రకటించిన ప్రభుత్వం 11% రిజర్వేషన్లను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు డప్పుల ప్రదర్శన నిర్వహిస్తామని పిలుపునిచ్చారు.



ఈకార్యక్రమంలో బూరుగు యాదగిరి, ఏలేటి నాగరాజు, బండారి మల్లేశం, మలికి నాగరాజు,లింగం, ఉపేందర్, మాసపాక ప్రవీణ్, స్వామి కరుణాకర్, మల్లేశం, బక్కని యాదగిరి, రాజయ్య, స్వామి, మధు,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలలో బీజేపీ సంబరాలు

### : బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు

చేర్యాల మేజర్ న్యూస్ : చేర్యాల మండల కేంద్రంలో ఉమ్మడి కరీంనగర్ నిజాంబాద్ అదిలాబాద్ మెదక్ టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మరియు గ్రాడ్యుయేట్స్ బిజెపి ఎమ్మెల్సీ అంజి రెడ్డి గారు బ్రహ్మాండమైన మెజార్టీతో గెలవడంతో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచడం జరిగింది బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగుతుందని అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మన్నె సత్య వర్ధన్ జిల్లా ఉపాధ్యక్షులు బూర్గు సురేష్ గౌడ్ సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్రా మహేందర్ రెడ్డి బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి షాదుల్లా నాయకులు గోపాల్ రెడ్డి కొట్టే చంద్రమౌళి, కుర్రారం బాల్ నర్సయ్య, బయ్యారపు యాదగిరి, పోలోజు



రవి చారి, యాసరేనీ లక్ష్మీపతి, వెలుగల వినయ్,ఆకుల దినేష్, మరబోయిన మహేష్,సత్యం గుంటీ రాములు, మూసిని రాజు తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పై దీక్ష కొనసాగుతూనే ఉంది..

### గ్రామమంతా ఏకతాటిపై 30 వ రోజుకు చేరిన దీక్ష

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలోని ప్యారానగర్ ఫారెస్ట్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ ను వెంటనే రద్దు చేయాలి అని, మండల గ్రామాల ప్రజలు నిరాహార దీక్షలు- రాస్తారోకోలు కొనసాగిస్తూనే ఉన్నారు. నిరాహార దీక్షలు చేపడుతున్న గ్రామల ప్రజలకు సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్న వివిధ పార్టీల నాయకులు, నిరాహార దీక్ష చేపట్టిన ప్రజలు మాట్లాడుతూ...

ఓ పక్క మేము- నిరాహార దీక్షలు -చేపడుతుంటే మరో పక్క-దొంగ చాటున వచ్చి సర్వేలు ప్రారంభించారని మండిపడుతున్న గ్రామాల ప్రజలు, గ్రామాలను కాపాడుకుంటాం అని మేము దీక్షలు కొనసాగిస్తుంటే సర్వేలు ఏంటని ప్రశ్నిస్తున్న గ్రామాల ప్రజలు, తక్షణమే సర్వేలు అన్నీ మానుకొని యధావిధిగా డంపింగ్ యార్డ్ ను వెంటనే, ఈ ప్రాంతం నుంచి తొలగించాలని




వేడుకుంటున్నారు గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్రజలు,
ఈ కార్యక్రమంలో మండల జేఏసీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## బొల్లారంలో బిజెపి విజయోత్సవ సంబరాలు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలో బిజెపి శ్రేణులు ఉమ్మడి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి సీనియర్ నాయకులు సి.అంజిరెడ్డి విజయం సాధించడం పై సంతోషం వ్యక్తం చేస్తూ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కె జె ఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చారు. అనంతరం నాయకులు కార్యకర్తలు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... అంజిరెడ్డి విజయంలో భాగస్వాములైన పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే బిజెపి విజయంలో కీలక పాత్ర వహించాయని ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మేఘనా రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి స్రవంతి రెడ్డి, మాజీ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ చారి, నాయకులు దిలీప్ కుమార్, అఖిల్, రవీందర్ రెడ్డి, సరితా రెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ఫీజు చెల్లింపుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను మున్సిపల్ కమిషనర్ పి.మధుసూదన్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ప్రభుత్వం అందించిన 25 శాతం రాయితీని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ అవకాశం మార్చి 31 వరకే ఉంటుందన్నారు. హెల్ప్ డెస్క్ లో సిబ్బంది అందుబాటులో ఉండి పూర్తి సమాచారం అందిస్తారని తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలకు సానిటర్ నాప్కిన్ డిస్పోసల్ మిషిన్ బహూకరించిన ఎస్బిఐ మేనేజర్




నిజాంపేట్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో పూర్తి స్థాయిలో బాలికలే కావున వారి అందరికీ ఉపయోగపడే సానిటరీ నాప్కిన్ డిస్పోసల్ మిషను గురువారం నిజాంపేట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తరపున రిజిస్టర్ పాఠశాలకు బహూకరించిన నిజాంపేట్ బ్యాంక్ మేనేజర్ సురేష్ ఈ కార్యక్రమంలో వారి వెంట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, స్కూల్ యజమాన్యం, గోపాల్ మేస్త్రి ,శ్రీనివాస్ సెట్, అఖిల్ అంజయ్య, వారిస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్యార నగర్లో లో సర్వే షురూ

గుమ్మడిదల మేజర్ న్యూస్ : గుమ్మడిదల మండల కేంద్రంలోని ప్యారా నగర్ ఫారెస్ట్ లో డంపింగ్ యార్డ్ ప్రాంతంలో అధికారులు గురువారం నాడు రామ్కీ సంస్థకు చెందిన డంపింగ్ యార్డ్ కాంట్రాక్టర్లతో కలిసి సర్వే షురూ చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల తాసిల్దార్ , రెవిన్యూ సిబ్బంది పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



## పయనీర్ సీడ్ మొక్కజొన్న ఎకరానికి 46 క్వింటాల్ దిగుబడి
## -సేల్స్ మేనేజర్ అశోక్ రెడ్డి

సిద్ధిపేటరూరల్,మేజర్ న్యూస్: పయనీర్ సీడ్ మొక్కజొన్న ఎకరానికి 46 క్వింటాల్ దిగుబడి వస్తుందని సేల్స్ మేనేజర్ అశోక్ రెడ్డి అన్నారు.మండల పరిధిలో బుస్సాపూర్ గ్రామనికి చెందిన గణగోని రాజు పొలంలో కోర్టేవా అగ్రి సైన్స్ పయనీర్ సీడ్స్ కంపెనీ ఆధ్వర్యంలో పి 3567 కొత్త రకం మొక్కజొన్న పంట వేసి అధిక దిగుబడి వస్తున్నందున రైతు అవగాహన మరియు పంట కోతకాల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంటలకు సంబంధించిన యాజమాన్య సూచనలు, మెలుకువలు, సస్యరక్షణ చర్యలు తెలియచేశారు. పయనీర్ సీడ్ విత్తనాలు బరువుతోపాటు నాణ్యత అధిక మొత్తంలో ఉంటుందని వాతావరణం అనుకూలంగా పరిస్థితులకు తట్టుకునే సామర్థ్యం ఎక్కువ కలిగి ఉంటుందని తెలియజేశారు. రైతులు దిగుబడి ఇచ్చే పయనీర్ పి 3567 మొక్కజొన్న విత్తనాలు వేసి అధిక ఆదాయం పొందాలని సూచించారు.



కార్యక్రమంలో పయనీర్ కంపెనీ ఎం డి ఆర్ మద్దూరి నరేష్, వివిధ ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా దంత వైద్య శిబిరం



సిద్దిపేట:మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర దంత వైద్యుల సంఘం,స్ఫూర్తి లైన్స్ క్లబ్ సిద్దిపేట ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా దంత వైద్య శిబిరం నిర్వహించారు.దాదాపు పదిహేను మంది దంత వైద్యులు పాల్గొన్న ఈ క్యాంపులో విద్యార్థినీ,విద్యార్థులకు దంత సంరక్షణపైన అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ శిబిరంలో మూడు వందల మందికి పైగా విద్యార్థినీ,విద్యార్థులు,అధ్యాపకులు పరీక్షలు చేయించుకున్నారు.ఈ సంధర్భంగా దంత వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.ఎన్.స్వామి మాట్లాడుతూ దంతాల ఆరోగ్యమే ఒక వ్యక్తి యొక్క సంపూర్ణ ఆరోగ్యంగా చెప్పొచ్చన్నారు.జంక్ ఫుడ్,స్వీట్స్,ఐస్ క్రీములు స్వీకరించడం అనారోగ్యకరమైన అలవాట్లని అవి దంతాల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని తెలిపారు.కావున విద్యార్థినీ, విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అనంతరం డాక్టర్ బాల సునీల్ కుమార్,డాక్టర్ల బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు దంత సంరక్షణపై అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దంత సంరక్షణపై దృష్టి పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అయోధ్య రెడ్డి,దంత వైద్యుల సిద్దిపేట బ్రాంచ్ కార్యదర్శి డాక్టర్ రాజు,కోశాధికారి డాక్టర్ రజనీకాంత్ లు,స్ఫూర్తి లైన్స్ క్లబ్ అధ్యక్షులు హరిబాబు,మాజీ గవర్నర్ డాక్టర్ మామిడాల శ్రీనివాస్,జోన్ చైర్మన్ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఎంఈఓకు వినతి పత్రాన్ని అందించిన హెచ్ బీటీ ఉపాధ్యాయులు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ లోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో గంటల ప్రాదిపాదికన (హెచ్ బీటీ ) భోదిస్తున్న ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కరించాలని మండల విద్యాధికారి అంజయ్యకు వినతిపత్రాన్ని అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో 14 మంది ఉపాధ్యాయులం గంటల ప్రాదిపాదికన వివిధ సబ్జెక్టులను బోధిస్తున్నామని,సెప్టెంబర్ మాసం నుండి జీతాలు రావడం లేదని దాని గురించి ఎవరు పటించుకోవడం లేదని ముఖ్యంగా అక్టోబర్ మాసం డిసెంబర్ మాసం జీతలు ఆపడం జరిగిందని ఎంఇఓ అంజయ్య తో ఆవేదన వ్యక్తం చేశారు, మీ ద్వారా పై అధికారులకు తెలియజేసి జీతాలు వచ్చేటట్లు చూడాలని విన్నవించారు,ముఖ్యంగా ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడం ఇంచార్జ్ ఉండటం వల్ల సకాలంలో బిల్లులు చేయకపోవడం వల్ల ఆలస్యం అవుతున్నాయి,సకాలం లో జీతాలు రాకపోవడం వలన ఆవర్లీ బేసుడ్ టీచర్స్ కుటుంబాలు చాలా కష్టాలు ఎదుర్కోవడం జరుగుతుందని మోరపెట్టుకోవడం జరిగింది,అలాగే ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఇక్కడ వుండే ఒక రెగ్యులర్ ఉపాధ్యాయురాలిని ఇంచార్జ్ గా ఉంచి గంటల ప్రాదిపాదికన భోదిస్తున్న ఉపాధ్యాయులను సూటి పోటీ మాటలతో,మనోవేదనకు గురి చేయడం జరుగుతుందని అని తెలిపారు, తమ సమస్యలను పరిష్కరించి మాకు న్యాయం చేయాలనీ కోరడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో హెచ్ బీటీ లు శివ శంకర్, మోహన్ రాజ్,సుధాకర్, మమత,సౌమ్య,లక్ష్మి,బసమ్మ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఏరులై పారుతున్న మద్యం

### - బెల్ట్ షాపుల్లో జోరుగామద్యం అమ్మకాలు - పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు - మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు

నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ని.కిరాణం దుకాణం లో మద్యం అమ్ముతున్నారు గ్రామాలలో బెల్ట్ షాపులు అధికంగా కొనసాగుతున్నాయి గ్రామాలలోని యువత మరియు ప్రజలు మద్యానికి బానిస అవుతున్నారు గ్రామాలలోని ప్రజలు పనులు చేసుకోవడానికి వెళ్లకుండా మద్యానికి బానిసలు అవుతున్నారు వివిధ గ్రామాలలోని మహిళలు తెలిపారు.వచ్చిన డబ్బులు మద్యానికి ఖర్చు చేస్తున్నారని అంటున్నారు ఈ మద్యం వలన కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి మద్యానికి బానిసలైన వారు డబ్బులు లేక ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి ఇంత జరిగినప్పటికీ ఎక్సైజ్ అధికారులు వైన్స్ యజమానుల వద్ద మామూలు మత్తులో కొరుక్కుపోయారు.నర్సాపూర్. పట్టణంలో ఉన్న వైన్స్ దుకాణం దారులు సిండికేట్ గా ఏర్పడి గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులకు ఒక షాపు నుండి పద్యం అమ్ముతున్నారని పలువురు అంటున్నారు ఈ విషయాన్ని ఎక్సైజ్ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని పలువురుఆరోపిస్తున్నారు. గ్రామాలలో క్వాటర్ పై. 20 రూపాయలు బీరు బాటిల్ పై 20 నుండి 30



రూపాయలు తీసుకుంటున్నారు అని అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు.

ఈ విషయం ఎక్సైజ్ అధికారి.ని వివరణ కోరగా గ్రామాలలో మద్యం పట్టుబడితే చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ పద్మ తెలిపారు.

## బిజెపి నాయకుల సంబరాలు



మునిపల్లి : కరీంనగర్, మెదక్ ఆదిలాబాద్, నిజాంబాద్, పట్టభద్రులు, టీచర్స్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు మల్క కొమరయ్య, చిన్నమలై అంజిరెడ్డి లు విజయం సాధించడంతో గురువారం నాడు మండల పరిధిలోని బుదేరా చౌరస్తాలో బిజెపి నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అయ్యప్ప స్వామి, శ్రీనివాస్, కృష్ణమూర్తి, సిద్దయ్య గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10న ఐటిఐ కాలేజీలో
### జాతీయ అప్రెంటిస్ షిప్ మేళ

సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: ఈ నెల 10వ తేదీన ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో జాతీయ అప్రెంటీస్ షిప్ మేళాను నిర్వహించనున్నట్లు ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎన్ రామానుజ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో 10వ తేదీన ఉదయం 10 గంటల నుండి పరిశ్రమల ప్రతినిధులు హాజరు కానున్నారని అర్హులైన అభ్యర్థులు తమ వెంట సంబంధిత ఐటిఐ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలను తీసుకుని రావాలని ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని ఆ రిజిస్ట్రేషన్ కాపిని తీసుకొని మేళ కు హాజరుకావాలని కోరారు. మేళాకు సంబంధించిన వివరాల కోసం ట్రైనింగ్ ఆఫీసర్ ఫిరోజ్ ఖాన్ నెంబర్ 9989732709 లో సంప్రదించాలని కోరారు.

## ఈ నెల 9న
## శ్రీ కాల్లెట్ల మల్లికార్జున స్వామి జాతర



నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్ : నర్సాపూర్ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో. శ్రీ కల్లెట్ల.మల్లన్న జాతర ఉత్సవాలు గ్రామస్తుల ఆధ్వర్యంలో ఈనెల 9 . 9 నుండి 13 వరకు నాలుగు రోజులపాటు శ్రీ కాలేట్ల మల్లన్న జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.9.న. హెూమం. గంగ కు వెళ్ళుట. 10.న.గంపల ఊరేగింపు. కొట్నం పెట్టుట. సాయంత్రం శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం. గొలుసు తెంపుట. బోనాల ఊరేగింపు.11.న నాగవల్లి. బండి సి డి ఊరేగింపు. నిండు బండ్లు ఊరేగింపు.12.న. ఒగ్గు కథలు. సాయంత్రం పాచి బండ్ల ఊరేగింపు. మల్లికార్జున స్వామి కి ప్రత్యేక పూజలు. వివిధ గ్రామాల ప్రజలు విచ్చేసి మల్లికార్జున స్వామి సన్నిధిలో పూజలు చేసుకోవాలని.నిర్వాహకులు తెలిపారు.

పబ్లిక్ ప్రకటన

సంగారెడ్డి పట్టణ ప్రజలకు గృహ యజమానులకు తెలియజేయడమేమనగా 2024–2025 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున 24–25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఇంటి పన్ను, నల్ల బిల్లులు, వాణిజ్య సముదాయాల బిల్లులు మరియు ఆస్తి పన్ను పాత బకాయాలు చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పలగలరని మునిసిపాలిటీ సంగారెడ్డి పట్టణ ప్రజలకు కోరడమైనది

ఇట్లు
కమిషనర్
పురపాలక సంఘం సంగారెడ్డి.

# విద్యుత్ సరఫరా పట్ల విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్





మెదక్ మేజన్ న్యూస్ ప్రతినిధి...జిల్లాలో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందించడం పట్ల విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు భేష్ కలెక్టర్ పాపన్నపేట మండలం కుర్తివాడ గ్రామంలో విద్యుత్ సరఫరా పై గ్రామస్తులను స్వయంగా అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ పాపన్నపేట మండలం మిన్పూర్ సబ్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ జిల్లాలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో విద్యుత్ శాఖ తీసుకుంటున్న చర్యలు హర్షనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు గురువారం కలెక్టర్ క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో మిన్పూర్ 220/132 కెవి సబ్ స్టేషన్ ను విద్యుత్ శాఖ ఎస్.ఈ. శంకర్ సంబంధిత విద్యుత్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా లో రానున్న వేసవిలో డిమాండ్ కు అణుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి చేయడంతో పాటు సరఫరా వ్యవస్థను మెరుగుపరచడంలో విద్యుత్ సంస్థలు ఎంతో ప్రగతిని సాధిస్తున్నాయని కితాబు పలికారు పాపన్నపేట మండలం మిన్పూర్ 220/132 కె వి సబ్స్టేషన్ ద్వారా జిల్లాలో 33/11 కె వి, 18 సబ్ స్టేషన్లకు నిరంతరాయంగా సరఫరా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ బ్రేకర్లను పరిశీలించారు. సంబంధిత రికార్డులను, విద్యుత్ యూనిట్ల వాడకాన్ని చూశారు. వ్యవసాయ రైతుల అభిప్రాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. లో వోల్టేజీ సమస్య లేకుండా గ్రామాల్లో విద్యుత్ సరఫరా సక్ర మంగా ఉండేలా చూడాలన్నారు. గ్రామాల్లో పర్యటించి విద్యుత్ సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . సానుకూల స్పందనతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్శాఖ అధికారులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించ కూడదని సూచించారు . విద్యుత్ సంబంధించిన ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కరించాలన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ను అందించాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ బాషా, సబ్ డివిజనల్ ఏ.ఈ శ్రీనివాస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

✦ రాజీ మార్గమే రాజ మార్గము ✦ సమస్యలు సత్వర పరిష్కారం ✦ కక్షి దారులకు సమయము డబ్బు ఆదా అవుతుంది ✦ కోర్టుల చుట్టూ తిరగ వలసిన అవసరం ఉండదు : దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 8వ తేది న దుబ్బాక కోర్టు లో జరిగే జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని దుబ్బాక సీఐ ఎస్ శ్రీనివాస్ కోరారు. దుబ్బాక సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. కోర్టు లో చాల కాలం నుండి పెండింగ్ లో ఉన్న కేసులను రాజీ చేసుకోవడం వల్ల సత్వర న్యాయం పొందడం ద్వార కొత్త జీవితాన్ని పొందేందుకు లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. క్రిమినల్ సివిల్ అస్తి తగాదాలు చీటింగ్ కేసులు రోడ్ ప్రమాదాలు దొంగతనాలు భూ తగాదాల వంటివి ఇరు వర్గాల కక్షి దారులు రాజీ చేసుకోవచ్చన్నారు. లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కక్షి దారులకు సమయము డబ్బు ఆదా అవుతాయని కోర్టుల చుట్టూ తిరగ వలసిన అవసరం ఉండదని ఆయన అన్నారు.

# శ్రీ మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి

నారాయణఖేడ్ మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మున్సిపల్ పట్టణంలోని వెంకటాపూర్ గేటు వద్ద నూతనంగా నిర్మించిన మార్కండేయ స్వామి వారి మందిరంలో శ్రీ భక్త మార్కండేయ ధ్వజ శిఖర ప్రతిష్టాపన మహోత్సవంలో గురువారం పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించి నారాయణఖేడ్ ప్రజలు ఎల్లప్పుడూ బాగుండాలని ఆ భగవంతున్ని కోరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సతీమణి అనుపమ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులను ఆలయ అర్చకులు పద్మశాలి సంఘం పెద్దలు సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట పద్మశాలి సంఘం పెద్దలు మరియు భక్తులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు : కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...విశ్వకర్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో పీఎం విశ్వకర్మ పథకంపై అధికారులు, అమలు కమిటీ సభ్యులతో ఆయన సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కులవృత్తిదారుల సంక్షేమం కోసం ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ప్రారంభించారని, టైలరింగ్, బార్బర్, భవన నిర్మాణ ,. ఈ పథకాన్ని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి... వేడిమిని తగ్గించండి

## గీతం ఐఐటీ ప్రొఫెసర్ సుబ్రమణ్యం



పటాన్ చేరు మేజర్ న్యూస్ : ప్రపంచ ఉష్ణోగ్రత 2050 నాటికి 1.5 డిగ్రీల సెల్సియస్ 2100 నాటికి 2-4 డిగ్రీల సెల్సియస్ లు పెరుగుతాయని అంచనా ఉందని ఈ సాధారణ వేడిమిని తగ్గించడానికి ప్రతి ఒక్కరు తమకు వీలయినంతగా చెట్లు- నాటడం ఒక్కటే పరిష్కారమని -ఐఐటి హైదరాబాదులో రసాయన శాస్త్రం - సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం శక్తి ఆరోగ్య సంరక్షణలో కొత్త సరిహద్దులు అనే అంశంపై నిర్వహించిన ఒకరోజు సింపోసిఎంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొన్నారు.

స్థిరమైన వనరుల అత్యవసర అవసరాన్ని ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం నొక్కి చెబుతూ గ్రీన్ హైడ్రోజన్ సామర్థ్యాన్ని పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతల ముఖ్యమైన సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. సాంప్రదాయ ఇంధనాలతో హైడ్రోజన్ ను అనుసంధానించడం ఒక సాధ్య సాధ్యం గురించి ప్రొఫెసర్ చల్లపల్లి కిష్టమైన ప్రశ్నలను లేవనెత్తారు ఇంధనాలపై ఆధారపడతాన్ని తగ్గించడానికి సహజ వాయు విత్తనాలతో హైడ్రోజన్ కలపడం ఒక తక్షణ అన్వేషణకు ఆయన మద్దతు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో గీతం అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరాశ్రయులకు బియ్యం నిత్యవసర సరుకుల పంపిణీ



సిద్దిపేట:మేజర్ న్యూస్: అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్,స్ఫూర్తి క్లబ్ సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో గురువారం సిద్దిపేట పట్టణంలోని కుశాల్ నగర్ లోని స్థానిక పట్టణ నిరాశ్రయుల కేంద్రంలో బియ్యం,నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ బాలచంద్రం మాట్లాడుతూ తమ క్లబ్ గౌరవ సభ్యుడు నల్ల బాలరాజు,మనెమ్మ దంపతుల వివాహా దినోత్సవాన్ని పురస్కరించుకొని పేద ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమంలో పాల్గొనడం తమకు చాలా సంతోషంగా ఉందన్నారు. తమ క్లబ్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉపయోగపడు కార్యక్రమాలు చేయడానికి సదా సిద్ధంగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు డ్రైవింగ్ నేర్చుకోవడం వల్ల ఉపాధి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...మహిళలు డ్రైవింగ్ నేర్చుకుంటే వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, మెప్మా ఆధ్వర్యంలో గురువారం మహిళలకు డ్రైవింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సంగారెడ్డి జిల్లా,



హైదరాబాద్ మెట్రో నగరానికి హైటెక్ సిటీ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల మహిళా డ్రైవర్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మహిళలు డ్రైవింగ్ శిక్షణలో నైపుణ్యం సాధించడం వల్ల ప్రతినెల 15 నుండి 20వేల వరకు ఆదాయం పొందే వెసులుబాటు కలుగుతుందన్నారు. డ్రైవింగ్ శిక్షణలో మంచి నైపుణ్యం సాధించాలని మహిళకు సూచించారు మహిళ లు క్యాబ్ డ్రైవర్లుగా ఉంటే అందులో ప్రయాణించే మహిళలకు భద్రత ఉంటుందన్నారు. నైపుణ్యం తమ భర్త, కుమారుడు వాహనం నడిపిస్తే రాదని , ప్రయాణించే మహిళలు స్టీరింగ్




పట్టడం వల్ల మహిళల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది అన్నారు. క్యాబ్ డ్రైవర్లకు డిమాండ్ ఉందన్నారు. సంగారెడ్డి జిల్లా హైదరాబాద్ మెట్రో నగరానికి హైటెక్ సిటీ ప్రాంతానికి దగ్గరగా ఉండటం వల్ల మహిళా క్యాబ్ డ్రైవర్లకు మంచి డిమాండ్ ఉందన్నారు. డ్రైవింగ్ శిక్షణలో నైపుణ్యం సాధించిన వారికి వివిధ క్యాబ్ సర్వీసెస్ సంస్థలతో , ఇతర ప్రైవేట్ సంస్థలు, ఫైనాన్షియల్ డిస్టిక్ లోని పెద్దపెద్ద కార్పొరేట్ సంస్థలతో మాట్లాడి వారికి అందులో ఉపాధి లభించేలా చూస్తామని తెలిపారు. మహిళా క్యాబ్ డ్రైవర్ స్వయం ఉపాధి పొందేలా జిల్లా యంత్రాంగం కృషి చేయనున్నట్లు తెలిపారు. వివిధ స్వయం ఉపాధి పథకాల ద్వారా శిక్షణ పొందిన మహిళ డ్రైవర్లకు ఇప్పించేలా కృషిచేయునట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షలను మహిళలు సద్వినియోగం చేసుకొని తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, పిడిడిఆర్డిఓ జ్యోతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,అదనపు డిఆర్డిఓలు, డిపిఎంలు, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సాగునీరు అందించాలని మంత్రికి వినతి



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూర్ ఉమ్మడి మండలంలోని కమలాయపల్లి అర్జున్ పట్ల లింగాపూర్ దూల్మిట్ట జాలపల్లి గ్రామాలతోపాటు చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామ రైతులకు రంగనాయక సాగర్ డి10 కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలసి గురువారం వినతి పత్రం అందజేశారు. దీంతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించి రైతులకు ఎలాంటి సాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, చేర్యాల మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు కంచె రాములు, కొలుపుల యాదగిరి చేర్యాల మాజీ కౌన్సిలర్ చెవిటి లింగం తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల విజయోత్సవ సంబరాలు



కొల్చారం మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ బలపరిచిన మ్ ల్ సీ అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ భారీ విజయ సంబరాలలో భాగంగా గురువారం కొల్చారం మండలంలోని ఏడుపాయల టీ జంక్షన్ వద్ద పెద్ద ఎత్తున సభలో పాల్గొన్న బిజెపి కార్యకర్తలు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ మాట్లాడుతూ ఈ విజయం తెలంగాణ ప్రజలకు సంబంధించిందని భారతీయ జనతా పార్టీకి తెలంగాణ ప్రజలకు పేగు బంధం ఉందని అలాగే ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ యొక్క సంవత్సరం నర పాలనలో చేసిన అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయమైన తీర్పు ఇచ్చారని అలాగే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున స్థానిక సంస్థల ఎలక్షన్ లో మా యొక్క బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ఒక ఆరు గ్యారెంటీలను అలాగే రైతులకు జేస్తున్న ఇబ్బందులను ,నిరుపేద కుటుంబాలకు ఇల్లు ఇస్తామని చేసిన మోసాని, అలాగే నిరుద్యోగుల కడుపు కొడుతున్న విధానాన్ని ప్రజలకు తెలియజేస్తూ గ్రామాలలో ఎండబెట్టి విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దుర్గయ్య జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు పల్లె రవికాంత్ గారు వివిధ గ్రామాలకు చెందిన సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

● **క్షేత్ర స్థాయిలో ఇబ్బంది లేకుండా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...ఈ వేసవిలో నీటి సరఫరాలో అంతరాయం లేకుండా, క్షేత్ర స్థాయిలో సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ హాలులో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పి సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, ఎస్సీ ట్రాన్స్కో శంకర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్స్ రవీంద్ర కుమార్, శివ దయాల్ మండల ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ, మిషన్ భగీరథ అధికారుల సమన్వయంతో తాగునీటి సంబంధించి గ్రామస్థాయి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని గ్రామాల్లో, మండలాల్లో ,మున్సిపాలిటీల్లో త్రాగునీటి ఎద్దడి లేకుండా అధికారుల చర్యలు చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగలన్నారు . త్రాగునీటి పంపిణీలో సమస్యలు ఏర్పడితే ప్రత్యామ్నాయ చర్యలు ద్వారా నీటిని సరఫరా చేసేందుకు నిర్దిష్టమైన కార్యాచరణ రూపొందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి గృహిణులను అడిగి నీటి సరఫరా గురించి అడిగి వేసవిని దృష్టిలో పెట్టుకొని పక్కా ప్రణాళికతో ఉండాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఎక్కడైనా పైప్ లైన్ పాడైతే సంబంధిత శాఖ అధికారులతో పనులు చేయించాలని పేర్కొన్నారు. ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ సెక్రెటరీలు గ్రామాల్లో ప్రతినిత్యం పర్యటించాలని, ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో వేసవిలో నీటి సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, క్లోరినేషన్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముందుకు సాగాలన్నారు. ధాన్యం కొనుగోలుపై ప్రత్యేక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని చెప్పారు.

వాతావరణ అసమతుల్యత వల్ల వర్షాలు పడే అవకాశం ఉంటే టార్ ప్లైన్ సీట్స్ సిద్ధం చేసుకోవాలన్నారు.

వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు పనిచేసే దగ్గర త్రాగునీరు, ఓఆర్ఎస్



ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లా ఆస్పత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు అందుబాటు ఉంచుకోవడంతోపాటు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టుకుని సన్ స్ట్రోక్ సోకిన వారిని ప్రాథమిక చికిత్సలు ఎలా చేయాలనే దానిపై ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వర్కర్స్ కు వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని పని వేళలో మార్పులు చేయాలన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరాపై మున్సిపాలిటీలు, గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఏమైనా ఎదుర్కొంటే విద్యుత్ విభాగం టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు,ఎంపీడీవోలు, డబ్ల్యూ ఎస్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణరక్షణకు అంకితమైన మా సంస్థలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం - వెల్నెస్ హాస్పిటల్స్ యాజమాన్యం

**( మొదటి పేజీ తరువాయి )** ఆమె మార్చి 1 2025 ఉదయం 4 : 52 గంటలకు అడ్మిషన్ జరిగింది. కుటుంబ సభ్యులకు ప్రాణాపాయం గురించి వివరించిన తర్వాత, రక్తస్రావాన్ని నియంత్రించేందుకు ఉదయం 6:20 లకు అత్యవసర గర్భాశయ. శస్త్రచికిత్స (పరేటమీ) ప్రారంభించాం. పేషెంట్ కి మనం అవసరమైన రక్తం ఎక్కించడం జరిగింది. తీవ్ర రక్తస్రావం కారణంగా, మా వైద్య బృందం అత్యంత శ్రద్ధగా, అప్రమత్తంగా చికిత్స అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేసింది. అత్యవసర వైద్యపరీక్షలు, రక్షిస్రావాన్ని నియంత్రించేందుకు అవసరమైన చికిత్సలు, మరియు ప్రాణాపాయ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అత్యుత్తమ వైద్య పరిష్కారాలు అందించబడ్డాయి. అయినప్పటికీ, తీవ్రత ఎక్కువగా ఉండటంతో, అన్ని ప్రయత్నాలు వృథా కావడంతో, దురదృష్టవశాత్తు రోగిని కాపాడలేకపోయాము, ఉదయం 8:06 గంటలకి మరణించింది. ఈ ఘటన తర్వాత కొంతమంది వ్యక్తులు హాస్పిటల్లోకి అక్రమంగా ప్రవేశించి, అత్యవసర చికిత్సలకు ఆటంకం కలిగించారు. దుండగులు హాస్పిటల్ను ధ్వంసం చేసి, వైద్య పరికరాలను నాశనం చేశారు. సిబ్బందిని బెదిరించి, కొంతమందిని గాయపరిచారు. దాదాపు ₹1.5 కోట్ల మేరకు ఆస్తి నష్టం జరిగింది. దుండగుల ఆగడాలు %఑% అక్రమ వసూళ్లు లభించిన ఆధారాల ప్రకారం, ఈ దాడి ఏకాకి ఘటన కాదని తెలుస్తోంది. ఇదే గుంపు గతంలో కూడా హాస్పిటళ్లపై దాడులు చేసినట్లు సమాచారం. స్థానిక హాస్పిటళ్లను లక్ష్యంగా చేసుకుని, ప్రత్యేకంగా రోగుల మృతి సంభవించిన సందర్భాల్లో ఈ విధమైన దాడులకు పాల్పడుతున్నట్లు సమాచారం. వివాదాలను పరిష్కరించేందుకు మద్దతుగా నటిస్తూ, అసలు ఉద్దేశం డబ్బు వసూలు చేయడమే అన్న ఉద్దేశంతో, వీరు తరచుగా హాస్పిటళ్లను బెదిరిస్తున్నారు. ఇది అత్యవసర వైద్యసేవలను నిరంతరాయంగా అందించేందుకు ప్రయత్నించే ఆసుపత్రులకు తీవ్రమైన ముప్పుగా మారుతోంది. రోగులు %఑% సిబ్బంది కోసం పెరుగుతున్న ముప్పు ఈ తరచుగా జరుగుతున్న వసూళ్ల ధోరణి, అత్యవసర చికిత్స పొందే రోగులకే కాకుండా, వైద్య బృందాల భద్రతకు కూడా తీవ్రసంక్షోభాన్ని కలిగిస్తోంది. ఈ దాడులు నిరంతర వైద్య సేవలను తీవ్రంగా భంగం కలిగించే ప్రమాదం కలిగి ఉన్నాయి. హింస ప్రారంభమైన వెంటనే అత్యవసర భద్రతా చర్యలు తీసుకుని రోగుల రక్షణను ప్రాధాన్యంగా పెట్టాం. 2 రోజుల్లో అన్ని వైద్య సేవలను తిరిగి ప్రారంభించాం. సమాజ సేవలో మా ప్రాముఖ్యత వెల్నెస్ హాస్పిటల్ సంగారెడ్డిలో వైద్యసేవలతోపాటు సమాజ సేవ, సంక్షేమ కార్యక్రమాల ద్వారా గట్టి పేరు సాధించిన సమయంలో ఇటువంటి ఘటన జరగడం, నాకు మాత్రమే కాకుండా వైద్యవృత్తిని అంకితభావంతో ఎంచుకున్న అనేకమంది వైద్యులను భయభ్రాంతుల్ని చేస్తోంది. మేము బాలికలకు ఉచిత ప్రసవ సేవలు, నియోజకవర్గం అంతటా ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నాము. అయినా, వైద్యులపై జరిగే హింసాత్మక సంఘటనలు సమాజ ప్రగతికి భంగం కలిగిస్తున్నాయి. పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యుత్తమ వైద్యసేవలను తక్కువ వ్యయంతో అందించే లక్ష్యంతో, అంకితభావంతో పనిచేస్తున్న మా సిబ్బంది. డాక్టర్లు ఈ 15 నెలలుగా సేవ చేస్తున్నారు. ప్రాణరక్షణకు అంకితమైన ఈ సంస్థలో ఇలాంటి ఘటనలు జరగడం బాధాకరం. వైద్యులు సమాజానికి అత్యవసర సేవలు అందిస్తున్నప్పటికీ, అణచివేత, భయాందోళనల మధ్య పనిచేయడం సాధ్యం కాదు. వైద్యులపై దాడులు ఆరోగ్య సేవలను మాత్రమే కాదు, రోగుల జీవితాలను కూడా ప్రమాదంలో పెడుతున్నాయి. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరిగితే, వైద్యుల సురక్షితత మరియు వృత్తిపరమైన సేవలు కూడా ప్రభావితమవుతాయి. ఈ ఘటనపై %ఖీ×=% నమోదు కావడం జరిగింది. పోలీసులకు అన్నీ ఆధారాలను అందించాం. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవడానికి మేము పోలీసుల సహకారం తీసుకుంటున్నాం. మేము ప్రజలకు స్పష్టంగా తెలియజేయదలిచిన విషయం ఏమిటంటే, ఏదైనా వైద్య సంస్థలో హింసాత్మక చర్యలు రోగుల సంరక్షణను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. ఇలాంటి సంఘటనలు వైద్య సిబ్బంది ప్రాణాలను కాపాడే కీలకమైన విధుల్లో అంతరాయాన్ని కలిగిస్తాయి, వారి సేవల ప్రభావాన్ని తగ్గిస్తాయి. హాస్పిటళ్లలో భద్రతా వాతావరణాన్ని కల్పించి, వైద్య సేవలపై పూర్తి దృష్టి కేంద్రీకరించడానికి మేము మీడియా మరియు ప్రజలను మా ప్రయత్నాలకు మద్దతుగా నిలవాలని కోరుతున్నాము.

# మహిళలు విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలి

## అంబేద్కర్ వర్సిటీ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి,

## ఫిట్ ఇండియాలో భాగంగా అంబేద్కర్ వర్సిటీ లో..కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ అవగాహన కార్యక్రమం





హైదరాబాద్,మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర యువజన వ్యవహారాలు -క్రీడల మంత్రిత్వ శాఖ, యూజీసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగానిర్వహిస్తున్న ఫిట్ ఇండియాలో మహిళల క్రీడా వారోత్సవాల్లో భాగంగా డా.బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో వాకో ఇండియా, కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ సంయుక్తంగా కిక్ బాక్సింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయ అకాడమిక్ డైరెక్టర్ ప్రొ.జి. పుష్పా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొని స్త్రీలు, బాలికలకు : హక్కులు, సమానత్వం, సాధికారత అనే అంశంపై ప్రసంగించారు. ఆమే మాట్లాడుతూ మహిళలు, బాలికలకు సమాజంలో హక్కులు, సమానత్వం, సాధికారత చాలా అవసరమన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సమాన భాగస్వామ్యం కలిగి ఉండాలని, వారి హక్కులను గౌరవించాలని, శారీరకంగా, మానసికంగా,వేధింపులకు గురిచేయరాదని పేర్కొన్నారు.ప్రజా స్వామ్య పార్లమెంటరీ వ్యవస్థలో మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎల్వీకే రెడ్డి మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో కిక్ బాక్సింగ్ లో బంగారు పతక విజేతగా నిలిచిన ప్రవీణ్ కుమార్ డా. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ విద్యార్థి కావడం, ఇదే వేదికపై ప్రవీణ్ కుమార్ ను సన్మానించడం గర్వంగా ఉందన్నారు. కార్యక్రమంలో కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు సి. రామాంజనేయులు; ప్రధాన కార్యదర్శి ఎం. మహిపాల్, కోచ్ సురేష్ పాటిల్, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశం పాల్గొన్న 10 మంది క్రీడాకారులు, యూజీసీ డెబ్ అఫైర్స్ డైరెక్టర్ ప్రొ. పల్లవీ కాబ్డే, విశ్వవిద్యాలయ మహిళా విభాగ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొ. మేరీ సునంద; డా. కె.శ్రీదేవి, డా. రజనీ, డా. ప్రమీలా కేతావత్, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఘనంగా సుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు

- విజేతలకు సర్టిఫికెట్లు, షీల్డ్‌లు అందజేసిన సినీ నటుడు సుమన్
- ఆత్మీయ అతిథిగా పాల్గొన్న కొలిశెట్టి సంజయ్‌కుమార్
- సంజయ్‌కుమార్‌కు టోర్నమెంట్ జ్ఞాపికను అందజేసిన సుమన్
- మార్షల్ ఆర్ట్స్‌లో ప్రతి ఒక్కరు నైపుణ్యత సాధించాలి : కొలిశెట్టి




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 తెలంగాణ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు ఎల్బీనగర్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో వద్ద ఫౌండర్ చైర్మన్ ఇస్కా అండ్ విఎన్‌కెవి టోర్నమెంట్ డైరెక్టర్ వి. నరేందర్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సనీ నటుడు, కరాటే బ్లాక్ బెల్ట్ సుమన్ తల్వార్ హాజరై గెలుపొందిన విధ్యార్థులకు సర్టిఫికెట్లు, షీల్డ్స్, సుమన్ తల్వార్ లెజెండ్రి కప్ 2025 అందించారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరైన స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షుడు కొలిశెట్టి సంజయ్‌కుమార్ ను నటుడు సుమన్, టోర్నమెంట్ డైరెక్టర్‌నరేందర్ లు శాలువా కప్పి టోర్నమెంట్ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ నేటి తరాల మెరుగైన జీవితం కోసం, రేపటి తరాల బంగారు భవిష్యత్తు కోసం ప్రతి విధ్యార్థి ప్రతి రోజు ఉదయం కాసేపు యోగ, కరాటే (మార్షల్ ఆర్స్ట ) లో నైపుణ్యత సాదించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా ద్వారా ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత చేకూరుతుందని, మార్షల్ ఆర్ట్ష ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు ఆత్మ రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండడం ద్వారా మనం ఎంచుకున్న గోల్స్ ను సాధించగలుగుతామని సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా నరేందర్ ఆధ్వర్యంలో వేల మంది విధ్యార్థులు మార్షల్ ఆర్ట్స్ లో నైపుణ్యత సాదించడం హర్షణీయమని, దేశ విదేశాల్లో నిర్వహించిన మార్షల్ ఆర్స్ట పోటీలలో విఎన్‌కెవి విధ్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారని గుర్తు చేశారు. స్టేడియంలో సుమన్ తల్వార్ లెజెండ్రి 2025 కప్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించి



నందుకు నరేందర్, ఇస్కా సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యకరమంలో భారత్ సేవా సహకార ఫోరం ఫౌండర్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, కరాటే రాజు, కొత్త కురుమ శివకుమార్, వారుణ్ డెవలపర్స్ సిఎండి రమేష్ నాయుడు, క్రియేటివ్ విజువలైజర్, మల్టీ మీడియా ప్రొఫెషనల్ సిహెచ్. శ్రీనివాస్, ఛీఫ్ ఆర్గనైజర్స్ ఎం. నర్సింగ్, కె. గణేష్, వి. సంతప్‌కుమార్, వివిధ పాఠశాలల విధ్యార్థులు పాల్గొన్నారు.

# సిమెంట్ బార్కెట్స్‌ను తొలగించండి






హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ లోని హైవే కాలనీలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి పర్యటించి కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జాతీయ రహదారిపై సైకిల్ ట్రాక్ అని వేసి కాలనీలోకి రాకుండా చాలా ఇబ్బందికరంగా మారిన సైకిల్ ట్రాక్ లైన్, ఫుట్ పాత్ పై పెడుతున్న దెబ్బల, తోవుడుబండ్ల వలన చాలా ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో పాటు రోడ్డుపై ఉన్న బిల్లింగ్ లకు ఎలాంటి పార్కింగ్ స్థలం లేకపోవడం కారణంగా వాహనాలు రోడ్డు పైనే పార్క్ చేయడంతో పాటు కాలనీకి రావడానికి చాలా ఇబ్బందిగా ఉందని తెలియజేశారు. రోడ్డు పైన నిర్మించిన సైకిల్ ట్రాక్ వలన రోడ్డుపై ట్రాఫిక్ జామే తప్ప ఎలాంటి లాభం లేదన్నారు. సరైన పార్కింగ్ లేని బిల్డింగ్ లో షా హౌస్ హోటల్, రెస్టారెంట్లు, లాడ్జిలు, వ్యాపారస్తుల షావులకు వచ్చే కస్టమర్లకు సరైన పార్కింగ్ స్థలం లేకపోవడంతో రోడ్డుపైన పార్క్ చేస్తున్నారు. కాబట్టి వెంటనే సంబంధిత ట్రాఫిక్ పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాలనీలో ఎన్నో సంవత్సరాల క్రితం నిర్మించిన భూగర్భ డ్రైనేజీ లైన్లు కూడా నూతనంగా నిర్మించుకుందామని తొందరలోనే సమస్యను పరిష్కరించుకుందామని వారు తెలియజేసిన కాలనీలోని మిగతా సమస్యలు కూడా దిశలవారీగా కృాఎషి చేసుకుందామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు విజయ్ భాస్కర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ యాదవ్, రవి, హరీష్ రెడ్డి, సాగర్ రెడ్డి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యానికి హాజరు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానము, అడ్డిక్మెట్ ఆలయ అర్చకులు తూప్రాణి లక్షణాచార్యులు వివాహ మహోత్సవానికి అడిషనల్ కమిషనర్ కృాఎష్ణవేణి , రీజినల్ జాయింట్ కమిషనర్ ఇంచార్జ్ దేవదాయ శాఖ రామకృాఎష్ణారావు హాజరై శుభాకాంక్షలు తెలిపారు .వీరు ఇరువురు 2017 లో విడుదలైన జీ.వో 577 ఆలయ అర్చక, ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కొరకై ఎంతో కృాఎషి చేశారని జే.ఏ.సీ. ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాండూరి కృాఎష్ణమాచారి గుర్తు చేశారు. అర్చక, ఉద్యోగులు సర్వదా కృాఎతజ్ఞులమని వారి రుణం తీర్చుకోలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానార్చకులు కొడకండ్ల శ్రీధర్ ఆచార్యులు, కార్య నిర్వహణ అధికారి పి.లక్ష్మారెడ్డి, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పి. ప్రభాకర్ రావు , పరాశరం రవీంద్ర ఆచార్యులు కన్వీనర్ జే ఏ.సీ., అగ్నిహోత్ర చంద్రశేఖర్ శర్మ, వర్కింగ్ ప్రెసిడెంట్, గ్రేటర్ అధ్యక్షులు బండారి జగపతి తదితరులు పాల్గొన్నారు

# మార్చ్ 8న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ విందు

## - ఆప్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులూ అఫ్జల్ సలీం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మార్చ్ 8 న ఆప్ రాష్ట్ర కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని ఆప్ మైనారిటీ విభాగం రాష్ట్ర నాయకులూ ఆఫ్జల్ సలీం తెలిపారు. లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ .. ముస్లిం సోదరులంతా ఉపవాసాలు చేసేవారితోపాటు కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలవారు పాల్గొనటానికి ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో మతతత్వ విద్వేషపూరిత చర్యలు సర్వసాధారణం అవుతున్న ఇలాంటి సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ శాఖ ఇఫ్తార్ విందు నిర్వహించడం ఆదర్శప్రాయమైన ఉదాహరణ అని అభివర్ణించారు. మత సామరస్యాన్ని బలోపేతం చేయడంలో చాలా దోహదపడే గొప్ప ఇఫ్తార్ విందు లో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో ఆప్ మహిళా విభాగం నాయకురాలు నర్సింగ్ యమునా గౌడ్, డాక్టర్స్ విభాగం నాయకురాలు లక్ష్య నాయుడు, మైనారిటీ విభాగం నాయకులూ అజీమ్ బేగ్, షాబాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రయ విక్రయాలు లేక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం




జీడిమెట్ల మేజర్ న్యూస్ : మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో క్రయ విక్రయాలు లేక రిజిస్ట్రేషన్ కార్యాలయం వెలవెలబోతోంది. యల్.ఆర్.యస్ ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుందని ఆన్ లైన్ లో చూపించడం వలన రిజిస్ట్రేషన్ లు జరుగడంలేదు. యల్.ఆర్.యస్ దరఖాస్తు చేసుకొని 75 శాతం డబ్బులు కట్టి ఉంటేనే రిజిస్ట్రేషన్ లు జరుగుతాయని ఆన్ లైన్ లో చూపిస్తుందని క్రయ విక్రయా దారులు అయోమయంలో పడ్డారు. ఒకవేళ కొనుగోలు చేసిన ప్లాటు ఏఫ్.టి.యల్ ఉందా, బఫర్ జోన్ లో ఉందా, కాలువలో ఉందా కూడ తెలియదు. ఒకవేళ కొన్న తదుపరి ప్రోసీడింగ్ ఆర్డర్ రానిచో విక్రయదారుడు నగదు తిరిగి ఇస్తాడని చాలామంది అనుమానపడుతున్నారు. ఈ విషయమై సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చినచో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది. లేనిచో క్రయవిక్రయాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పష్టమైన హామీ ఇవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా డాక్టర్ చిన్న మైల్ అంజి రెడ్డి

## - బీజేపీ మండల అధ్యక్షులు ఆదిత్య ఆధ్వర్యంలో అంబరాని అంటిన సంబరాలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సదాశివపేట మండల శాఖ అధ్యక్షుడు ఆదిత్య ఆధ్వర్యంలో గొల్లగూడెం గ్రామంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా డాక్టర్ చిన్న మైల్ అంజి రెడ్డి విజయం సాధించిన సందర్భంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన దొంగ హామీలను పట్టబద్రులు తిరస్కరించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దర్జీ సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబదాస్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వీర కృష్ణారెడ్డి, గొల్లగూడెం గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీశైలం, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్యదర్శి శేఖర్, మండల ఓబీసీ మోర్చాఅధ్యక్షులు భరత్, యువర్ మోర్చా అధ్యక్షులు ప్రశాంత్, జిల్లా సీనియర్ నాయకులు హరీష్, జగన్నాథ్ రెడ్డి, సుభాష్, నాగరాజు, అనిల్, నవీన్, శ్రీకాంత్, కాశీనాథ్, భూత్ అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అంజిరెడ్డి విజయం బిజెపి శ్రేణులు సంబరాలు



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ఘన విజయం సాధించిన సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద బాణాసంచా కలుస్తూ మిఠాయిలు పంపిణీ చేస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా మండల బిజెపి అధ్యక్షుడు అనుమల సంపత్ రెడ్డి మాట్లాడుతూ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన చిన్నమైల్ అంజిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ నరేంద్రమోదీ నాయకత్వం దేశంమొత్తం కూడా భారతీయ జనతా పార్టీ వైపే చూస్తుంది.రానున్న రోజుల్లో ప్రతి రాష్టంలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరాబోతుంది.ఈవిజయం ఒక చెంపపెట్టు లాంటిదని ఇప్పటికైనా నిద్రపోయే వ్యవస్థను మానుకొని ఇచ్చినఆరు గ్యారెంటీలను అమలు చేయాలని లేదంటే స్థానిక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్కు గట్టి ఎదురు దెబ్బ ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు బోనాల రాజు,కౌన్సిల్ మెంబర్ గౌరారం క్రిష్ణ,రెడ్డమైన నాగరాజు,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఏలేశ్వరం నాగరాజు,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు డాకూరి కుమారస్వామి,యువ మోర్చ మండల అధ్యక్షుడు ఈసాల నవీన్,ఎలగారి అంజయ్య,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురపాలికలో స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యం

## : దుబ్బాక పుర కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి





దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక పురపాలికలోని పలు ప్రధాన రహదారులపై పేరుకుపోయిన ఇసుక ఇతర వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ స్వచ్ఛతకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు పుర కమిషనర్ మట్ట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని బస్ డిపో నుంచి పాత తహసిల్దార్ కార్యాలయం వరకు ఉన్న ప్రధాన రహదారి మధ్యలో గల విభాగినిపై అడ్డంగా ఏపుగా పెరిగిన మొక్కల కొమ్మల తొలగింపు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారుల మధ్యలోని విభాగినిపై ఉన్న వృక్షాల కొమ్మల వల్ల పలువురు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దానిలో భాగంగా ఏపుగా పెరిగిన వృక్షాల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పురపాలికలో ప్రజలందరు చెత్తను రహదారులపై వేయకుండా పారిశుద్ధ్య వాహనాలకు మాత్రమే అందించాలని కోరారు. పట్టణంలో పలు వార్డుల్లో దోమల నివారణకు ఫాగింగ్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఆస్తి పన్ను నల్లా పన్నులు చెల్లించగలరని కోరనైనది.సొంత ఫ్లాట్లను కలిగి ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న యజమానులు మార్చి 31వ తేదీ లోపు రుసుమును చెల్లిస్తే వారికి చెల్లించిన ఫీజులో 25% రాయితీ లభిస్తుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఇన్చార్జి పారిశుద్ధ్య అధికారి దిలీప్ పుర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## బి.ఆర్.యస్ సీనియర్ నాయకులు గోనేపల్లి సంజీవరెడ్డి



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 1,2,3 వార్డ్ లకు చెందిన పలు వివాహాలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ నాయకులు గొనే పల్లి సంజీవరెడ్డి. 1వ వార్డ్ కు చెందిన బి.ఆర్.యస్.వి నాయకులు చల్ల దిలీప్ రెడ్డి వివాహానికి దుబ్బాక రెడ్డి ఫంక్షన్ హాల్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు,అనంతరం ముస్తాబాద్. సమీపం లోని 3వ వార్డ్ బి.ఆర్.యస్ వార్డ్ అధ్యక్షులు కంకణాలు దేవయ్య ముదిరాజ్ పెద్ద కూతురు వివాహానికి హాజయ్యారు, ముస్తాబాద్ సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్ లో 3వ వార్డ్ కు చెందిన కంకణాలు సత్తయ్య ముదిరాజ్ రెండవ కూతురు వివాహానికి హాజయ్యారు.ఆయనతో పాటు 46వ బూత్ అధ్యక్షులు చెరుకు దేవరాజు ముదిరాజ్ సీనియర్ నాయకులు కొండె గోపాల్ రెడ్డి చెరుకు నవీన్ ముదిరాజ్ అదేపు శ్రీకాంత్ నేత కంకణాల లింగం బుసబోయిన దిలీప్ ముదిరాజ్ ఆకుల బాలయ్య కనుకయ ప్రశాంత్ డి జె శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



మర్కూక్ మేజర్ న్యూస్ :మండలం లోని దామరకుంట గ్రామానికి చెందిన నాళపల్లి పెంటయ్య (86) అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు . గురువారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు ,ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి , మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తో కలసి ఆర్థికసాయం అందజేశారు . ఈ కార్యక్రమంలో దామరకుంట మాజీ సర్పంచ్ గాయిత్రి బాలనర్సయ్య, నాయకులు. రాజు,మాదరి రాజు,లింగ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు



జిన్నారం మేజర్ న్యూస్:శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలను గురువారం నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ కాలనీలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల సందర్భంగా ధర్పల్లి లక్ష్మనాచారి వేద పండితులు, దెబ్బేట నారాయణ చార్యులు ఆధ్వర్యంలో విగ్రహ దాతలు గ్రామ పెద్దలు అంతి రెడ్డి గారి అంతి రెడ్డి గారి లక్ష్మి రామచంద్రారెడ్డి దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిపించారు. ప్రతిష్టాపనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఉత్సవ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఉత్సవ మూర్తులతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అడుగడుగునా భక్తులు స్వామి వారికి బ్రహ్మరథం పట్టారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, దాతలు, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



కొండాపూర్ మేజర్ న్యూస్: ఉమ్మడి మెదక్ నిజామాబాద్, అదిలాబాద్, కరీం నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా సి అంజిరెడ్డి గారు అఖండ విజయం సాధించిన సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గారి అధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు మాల్కాపూర్ %శ% రోడ్డు నందు నిర్వహించారు. వారు మాట్లాడుతూ భవిష్యత్ తెలంగాణ బిజెపిదే అని, కాంగ్రెస్ ,%దీ=చా% కు భవిష్యత్తు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, గొల్ల మల్లేశం ,గొల్ల సత్యమ్మ. ఎల్లన్న. ఆకుల సాయికుమార్, జోగి రెడ్డి ,రాజు గౌడ్, వేమారెడ్డి, విష్ణువర్ధన్ మల్లేశం ,శివ కుమార్, శంకర్, మల్కపూర్ వార్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి

**- కరీంనగర్ ఎమ్మెల్సీ అంజిరెడ్డి విజయం పట్ల హర్షం**
**- పేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్**

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా భారతీయ జనతా పార్టీ ఎదుగుతుందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ స్థానాలను గెలుచుకుంటామని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు.. కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి చిన్నమలై గెలుపొందడం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు.. పేటలోని బస్టాండ్ ప్రధాన రహదారిపై బిజెపి నాయకులు కార్యకర్తలు బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకున్నారు.. అనంతరం బిజెపి కార్యాలయంలో కోణం విఠల్ మాట్లాడుతూ కరీంనగర్ నిజామాబాద్ మెదక్ ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలలో రెండు ఎమ్మెల్సీ స్థానాలను భారతీయ జనతా పార్టీ గెలుచుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో పలు పార్టీల నాయకులు బిజెపి ఎక్కడుంది అనే వారికి ఈ రెండు ఎమ్మెల్సీల గెలుపు చెంపపెట్టు లాంటిదని పేర్కొన్నారు.. మోడీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు.. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అన్ని వర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు ముగ్గు చూపుతున్నారని వివరించారు.. ఎమ్మెల్సీల గెలుపునకు కృషిచేసిన ఉపాధ్యాయులకు పట్టభద్రులకు అభినందనలు



తెలిపారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ.. బి జె వై ఎం అధ్యక్షుడు బుగ్గడాల కృష్ణ.. మండల నాయకులు ఎర్ర శ్రీహరి.. రాజు పటేల్. సురేష్. సుకుమార్ భూషణం సాయి ఆయా గ్రామాల బిజెపి కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీజేపీ ఎంపీ లు అనుచిత వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**: జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ వారి పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రా బిజెపి ఎంపీలు ఇటివల కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీని పాకిస్తాన్ అండ్ టీం అని పోల్చడం.బీజేపీ నీ ఇండియా టీం గా పోల్చడం.రెచ్చగొట్టి వాక్యాలు తో ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారాని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ అన్నారు. ఎన్నికలు సమయంలో పాకిస్తాన్ టీం తో పోల్చడం విడ్డురంగా ఉందన్నారు.బుదవారం రోజున ఎంపీ ధర్మపురి అరవింద్ మా నాయకుడిని పట్టుకొని రాహుల్ గాంధీని గ్రహాంతరవాసి గా పోల్చడం అవివేకము. వారి పై గురువారం రోజున అక్బర్పేట్ భూంపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగిందన్నారు. దేశద్రోహంతో పాటు పరువు నష్టం కేసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దేశానికి కి స్వాతంత్రం తెచ్చిన కాంగ్రెస్ పార్టీని దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాన్ని గ్రాహంతర్ వాసి అని ఇలాంటి మాటలు ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రాజ్యాంగ బంధమైన పోస్ట్ లో ఉండి ఎంపీ లు అవమానకరా బాషా ను వాడడం సిగ్గు మాలిన చర్య అన్నారు.
ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు బ్యాగారి నవీన్ మహిపాల్ యాదవ్ పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతో సంబరాల జరుపుకున్న నాయకులు



రామాయంపేట మేజర్ న్యూస్ : ఉమ్మడి మెదక్,అదిలాబాద్, కరీంనగర్,నిజామాబాద్,ఎమ్మెల్సీ పట్టభద్రులు టీచర్ల ఫలితాలలో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందడంతో రామాయంపేట నిజాంపేట మండల కేంద్రంలో గురువారం బిజెపి నాయకుల ఆధ్వర్యంలో టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన మల్కా కొమురయ్య, అంజి రెడ్డి,కి నిజాంపేట భారతీయ జనతా పార్టీ పక్షాన హృదయ పూర్వకశు భాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో నిజాంపేట రామయంపేట బిజెపి కార్యకర్తలు నాయకులు కలిసి పనిచేసి అభ్యర్థులకు గెలుపొందించినందుకు జిల్లా మండల నాయకులకు ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తుందని వారు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు సిద్ధరాంరెడ్డి,ప్రధాన కార్యదర్శి నరేష్ మహంకాళి,తీగల శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాస్, రాజిరెడ్డి చంద్రశేఖర్,జాలపోచయ్య,రమేష్,ప్రవీణ్,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం వెలిగించిన బి.ఎస్.ఆర్ కాలనీ

**- కరెంట్ షాక్ తో మృతి చెందిన బాధిత కుటుంబానికి విరాళం అందజేత**



అమీన్ పూర్ మేజర్ న్యూస్: అమీన్ పూర్ మున్సిపాలిటీలో విలీనమైన పటేల్ గూడా లోని బి,ఎస్,ఆర్ కాలనీలో నివాసముంటున్న సుదర్శన్ అనే వ్యక్తి బార్బర్ షాప్ నడుపుకుంటూ- జీవనం కొనసాగించేవాడు,గత పది నెలల క్రితం తన బార్బర్ షాప్ వద్ద - కరెంటు షాక్ తగిలి అక్కడి-కక్కడే కుప్పకూలి మరణించాడు. ఈ సంఘటనతో వారి కుటుంబ పరిస్థితి చాలా ఇబ్బందులతో ఉండడంతో - అది గమనించిన బీ ఎస్ ఆర్ కాలనీవాసులు తమ సొసైటీ ద్వారా ఆ కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నారు.
బి ఎస్ ఆర్ కాలనీ అధ్యక్షులు సోమేశ్వర్ రావు మాట్లాడుతూ.... మన కాలనీలో ఉంటూ కరెంట్ షాక్ తో చనిపోయిన సుదర్శన్- కుటుంబాన్ని ఆదుకోవాలని ఉత్కంఠతో కమిటీ- సభ్యుల సమావేశం ఏర్పాటు -చేసుకొని వారంతా- కాలనీ సభ్యుల ద్వారా కాలనీవాసులకు తెలియజేయడంతో ఫోన్ పే -గూగుల్ పే ద్వారా - విరాళాలు అందజేశారు. కాలనీలో ఉంటూ మంచి భావంతో అందరిని ఆప్యాయంగా పలకరించే సుదర్శన్ కుటుంబానికి అండగా ఉంటామని కాలనీ సభ్యులు కలసి వారికి తోచిన విధంగా సహాయం అందజేశారు. మరణించిన సుదర్శన్ కుమారుడు, నిఖిత్ పేరుమీద పిక్స్ డిపాజిట్ చేశారు కాలనీ సభ్యులు అంత కలిసి విరాళాలు సేకరించిన డబ్బులు మొత్తం 2,71,70 సుదర్శన్ కుటుంబ సభ్యులు బి ఎస్ ఆర్ కుటుంబ సభ్యులకు మంచి దీవెనలు అందజేశారు.

# బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ వో సి అందజేత



పటాన్ చేరు మేజర్ న్యూస్ : అపత్కాల సమయంలో నిరుపేదలకు వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తుంది అని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు పట్టణానికి చెందిన వికాస్ గత కొంత-కాలంగా అనారోగ్యంతో-బాధపడుతున్నారు. కార్పొరేట్ మెరుగైన వైద్యం- కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 80 వేల రూపాయల విలువైన ఎల్ఓసి, ని వికాస్ కుటుంబ సభ్యులకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొని, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.ద

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన భోదనం మల్లేష్(65)బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠా రెడ్డి తిరుపతిరెడ్డి,దృష్టికి తీసుకెళ్లడంతో దయ హృదయంతో స్పందించి మృతిని దహన సంస్కారాలకై వారి కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చల్మేటినాగరాజు,యూత్ అధ్యక్షులు మావురం రాజు, తాడెం మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ విగ్రహా ప్రతిష్ట మహోత్సవం




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో గురువారం రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ, తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ఇల్లునే కార్యాలయంగా మార్చిందన్నారు. చాకలి ఐలమ్మ ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగు స్వామి,గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ బాల్ రెడ్డి,మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, మావురం రాజు,గ్రామ రజక సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.